క్లుప్తంగా

నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మానుగుంట

కందుకూరు: గ్రామ దేవత అంకమ్మతల్లి ఆలయం రెండో దశ నిర్మాణంలో భాగంగా జరుగుతున్న అలవేటి మండప నిర్మాణ పనులను ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఇటీవలే నిర్మాణ పనులను మండప నిర్మాణ పనులను ప్రారంభించారు. దాదాపు రూ. 4 కోట్లతో నిర్మిస్తున్న ఈ నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, ఆలయానికి మరింత శోభను తీసుకొచ్చే విధంగా నిర్మాణం ఉండాలన్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు.

నేటి నుంచి ఓటు నమోదుకు స్పెషల్ డ్రైవ్

సింగరాయకొండ: మండలంలో శని, ఆదివారాల్లో ఓటు నమోదుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సీహెచ్ ఉష తెలిపారు. మండలంలోని బీఎల్‌ఓలు పోలింగ్ కేంద్రాల వద్ద సవరించిన ఓటరు ముసాయిదా జాబితాతో ఈ రెండు రోజులు అందుబాటులో ఉంటారని చెప్పారు. ఓటర్లు పోలింగ్ కేంద్రం వద్దకు వెళ్లి ముసామిదా జాబితాను పరిశీలించుకోవచ్చని, సవరణలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 2024 జనవరి ఒకటో తేదీ నాటికి 18 ఏళ్లు నిండేవారు ఓటు హక్కు పొందవచ్చని తెలిపారు.

11న మాదిగ విశ్వరూప మహాసభ



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఎస్ మండల అధ్యక్షుడు ఏలియా

పామూరు: ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కోరుతూ ఈనెల 11న హైదరాబాద్‌లో తలపెట్టిన మాదిగ విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని వైస్ ఎంపీపీ గంధం యేసురత్నం, ఎంఈఎస్ పామూరు మండల అధ్యక్షుడు రాచూరి ఏలియా పిలుపునిచ్చారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం మాదిగ విశ్వరూప మహాసభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహాసభను జయప్రదం చేసి మాదిగ సోదరుల ఐక్యత చాటి చెప్పాలన్నారు.

30 ఎకరాల్లో పండ్ల తోటల సాగు



కొండారెడ్డిపల్లిలో నిమ్మ మొక్కలు పరిశీలిస్తున్న ఏపీఓ, టీఏ

హనుమంతునిపాడు: ఈ ఏడాది జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలో ఇప్పటి వరకు 30 ఎకరాలో నిమ్మ, మామిడి, జామ, దానిమ్మ సాగు చేసినట్లు ఏపీఓ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం కొండారెడ్డిపల్లిలో నీరు పోసి నాటుతున్న రైతు వెంకటస్వామి తోట పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో 16 రైతులు పండ్ల తోటల సాగుకు దఖాస్తులు చేసుకున్నారన్నారు. వారిలో 49 ఎకరాలు సాగు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 10 మంది రైతులు 30 ఎకరాల్లో నిమ్మ,జామ, దానిమ్మ మామిడి మొక్కలు నాటి సాగు చేసినట్లు తెలిపారు.

కరువు జిల్లాగా ప్రకటించాలి

కనిగిరి రూరల్: ప్రకాశం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, రైతులను, వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని సీపీఎం జిల్లా నాయకులు జీ శ్రీనివాసులు అన్నారు. స్థానిక సుందరయ్య భవన్‌లో శుక్రవారం పార్టీ పట్టణ కార్యదర్శి పీసీ కేశవరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. రఘురాం, ఏడుకొండలు, ప్రసన్న, వెంకటమ్మ, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఈఏఎస్ పరీక్షకు 634 మంది హాజరు

గుడ్లూరు: విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మదించడానికి మండలంలోని 21 కేంద్రాల్లో శుక్రవారం నిర్వహించిన ఎస్‌ఈఏఎస్ పరీక్షకు 634 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ–2 గోవర్ధన్ తెలిపారు. 16 పాఠశాలలకు చెందిన 3, 6, 9 తరగతులకు చెందిన 34 సెక్షన్ల విద్యార్థులు ఈ పరీక్ష హాజరైనట్లు తెలిపారు.

480 మంది హాజరు

హనుమంతునిపాడు: విద్యా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాల స్థాయిలో నిర్వహించిన ఆచీవ్ మెంట్ పరీక్షలకు 480 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు ఎంఈఓ జి.పెద్దిరాజు మాట్లాడుతూ ఆంగ్ల మధ్యంలో విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు నిర్వహించామన్నారు.

పేదరిక నిర్మూలనే జగనన్న ధ్యేయం



కొండపి పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న వరికూటి



టంగుటూరు సమావేశంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

- నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు

కొండపి(సింగరాయకొండ)/టంగుటూరు: పేదవాని నాలుగు వేళ్లు నోట్లోకి వెళ్లాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉండాలని, అందుకోసం ప్రతి కార్యకర్తా కృషి చేయాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. కొండపి మండల కేంద్రంలోని పాదిలి రోడ్డులో గల ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో వరికూటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే జరుగుమల్లి మండల పార్టీ శ్రేణులకు టంగుటూరులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నిర్వహించిన వర్క్‌షాప్‌లో వివిధ అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఆయా కార్యక్రమాల్లో వరికూటి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలు రెండు పూటలా తిండి తినేలా చేశారని కొనియాడారు. రైతులు, విద్యార్థులు, మహిళలు, వృత్తి కళాకారులకు ఎటువంటి అవినీతి లేకుండా అనేక సంక్షేమ పథకాలు అందించారన్నారు. కానీ చంద్రబాబు తనకు అనుకూలమైన పచ్చమీడియా అండతో ఎన్నో అవినీతి పనులు చేసి డబ్బు దోచుకుని నీతిమంతుడుగా ముద్ర వేసుకునే ప్రయత్నం చేశాడని ధ్వజమెత్తారు. నిజం నిప్పు లాంటిదని ఆయన చేసిన అవినీతి కారణంగా కోర్టు రిమాండ్ విధించిందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్, ఫైబర్ నెట్, మద్యం, ఇసుక, అమరావతి భూ కుంభకోణం కేసుల్లో చంద్రబాబుకు శిక్ష తప్పదని పేర్కొన్నారు. ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా చంద్రబాబుకు హైకోర్టు మధ్యంతర బెయిలు మాత్రమే ఇచ్చిందన్నారు, నాలుగు వారాలు తర్వాత మళ్లీ జైలుకు వెళ్లక తప్పదన్నారు, కానీ పచ్చపార్టీ నాయకులు మాత్రం నిజం గెలిచింది అంటూ చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. టీడీపీ నేతలు సిగ్గు లేకుండా నిజం గెలవాలని ప్రచారం చేస్తున్నారని, వైఎస్సార్‌సీపీ కూడా నిజమే గెలవాలని బాబు చేసిన అవినీతి బయటకు రావాలని ఎదురు చూస్తోందన్నారు. ఇంకుడు గుంటలు, నీరు–చెట్టు, మరుగుదొడ్ల లాంటి పథకాల్లో టీడీపీ నాయకులు కోట్లాది రూపాయలు అవినీతికి పాల్పడ్డారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో చంద్రబాబు, కొండపి నియోజకవర్గంలో ఎమ్మెల్యే స్వామి ఇద్దరూ దోపిడీదారులేనని, దోచుకోవటమే వీరి నైజమని విమర్శించారు. చివరకు పేదల మరుగుదొడ్ల బిల్లులు కూడా ఎమ్మెల్యే స్వామి స్వాహా చేశాడన్నారు.

ఈనెల 9వ తేదీ నుంచి వై ఏపీ నీడ్స్ జగన్‌పై క్షేత్ర స్థాయిలో అన్ని సచివాలయాల పరిధిలో కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ వలంటీర్లు, గృహ సారథులు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, మండల జేసీఎస్ కన్వీనర్లు, మండల పార్టీ అధ్యక్షులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. మీకు మేలు జరిగితేనే ఓటు వేయండని చెప్పిన దమ్మున్న నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అని, ఆయన ఆశయాలను, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వైఎస్సార్ సీపీని అఖండ మెజారిటీతో గెలిపించాలని సూచించారు.



టంగుటూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మాట్లాడుతున్న ఇంచార్జి వరికూటి అశోక్‌బాబు

కొండపి కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఆరికట్ల కోటిలింగయ్య, పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి డాకా పిచ్చిరెడ్డి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి పోకూరి కోటయ్య, మండల జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, పెద్ద కళ్లగుంట సర్పంచ్ భువనగిరి సత్యం పంతులు తదితరులు పాల్గొన్నారు. టంగుటూరు కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటి అధ్యక్షులు చింతపల్లి హరిబాబు, పార్టీ మండల అధ్యక్షులు మల్లవరపు రాఘవరెడ్డి, రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, జరుగుమల్లి మండల పార్టీ అధ్యక్షులు మదన మనోహర్, జేసీఎస్ కన్వీనర్ తాటికొండ రామచంద్రరావు, కొమ్మాలపాటి మధు, దుంపా అనీల్ కుమార్‌రెడ్డి, మారెడ్డి జయరామిరెడ్డి, చుండి సురేషు, జరుగుమల్లి సర్పంచి పున్నారావు, బద్రి, చెన్నారెడ్డి రామూర్తి, పాలేటి రవి, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల సవరణలో చురుగ్గా వ్యవహరించాలి



మాట్లాడుతున్న చైర్మన్ గఫార్, వేదికపై పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి

కనిగిరి రూరల్: ఓటర్ల సవరణల్లో వార్డుల్లోని ప్రజాప్రతినిధులు, నాయకులు, బూత్‌లెవల్ ఏజెంట్లు, కన్వీనర్లు చురుగ్గా వ్యవహరించాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని నాయకులతో పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి మాట్లాడుతూ బూత్ లెవల్ ప్రతినిధులు క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు.

కార్యక్రమాలను విజయవంతం చేయాలి

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే సామాజిక, సాధికార బస్సు యాత్రలో హాజరు కావాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. ఈనెల 8న కనిగిరి పట్టణంలో జరిగే సాధికార బస్సు యాత్ర, సాయంత్రం 4 గంటలకు జరిగే బహిరంగ సభ విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు ప్రణాళికా బద్ధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సీహెచ్ సాల్మన్, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, సిరుప వెంకట గోవర్ధన్ రెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షుడు డాక్టర్ రసూల్, కౌన్సిలర్లు ఖాశింసా, షఫీ ఆజాద్, దేవరాజ్,అరుణోదర్, రామనబోయిన శ్రీను, దాసరి మురళి, మాజీ వార్డు సభ్యులు సయ్యద్ నాయబ్ రసూల్, డి. రవి, మీరావలి, నాగూర్‌బీ, భారతి పాల్గొన్నారు.



బీఎల్‌వోల సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ నాగూర్‌మీరా

ఓటరు జాబితా పారదర్శకంగా ఉండాలి

సీఎస్‌పురం (పామూరు): ఓటరు జాబితాలో ఎలాంటి అవకతవకలు లేకుండా పార దర్శకంగా ఉండేలా బీఎల్‌వోలు వ్యవహరించాలని తహసీల్దార్ షేక్.నాగూర్‌మీరా అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శని, ఆదివారాల్లో జరిగే ప్రత్యేక ఓటరు నమోదు ప్రక్రియపై శుక్రవారం బీఎల్‌వోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

వైద్యాధికారుల సేవలు మరువలేనివి

మర్రిపూడి: స్థానిక ప్రాథమిక వైద్యశాలలో పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో వైద్యాధికారులు సంగీత, షాహీదా సేవలు మరువలేనివని ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి కొనియాడారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసేందుకు వెళ్తున్న వైద్యాధికారులు సంగీత, షాహిదాను శుక్రవారం స్థానిక పీహెచ్‌సీలో అభినందించి సన్మానించారు. ఎంపీపీ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. గత ఐదేళ్లుగా మర్రిపూడి పీహెచ్‌సీలో అమూల్యమైన సేవలు అందించారని పేర్కొన్నారు. అయితే పీహెచ్‌సీ నుంచి ఇద్దరు వైద్యులు ఒకేసారి వెళ్లిపోవడం బాధాకరమన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి మర్రిపూడి ప్రభుత్వ వైద్యశాలకు రావాలని కోరారు. రోగులకు నిత్యం అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ వైద్యశాలలో మరుగుదొడ్లు నిర్మించాలని వైద్యాధికారులు కోరగా ఎంపీపీ స్థల పరిశీలన చేసి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, సర్పంచ్ కదిరి భాస్కర్‌ను వైద్య సిబ్బంది ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు పి.బాలయ్య, నాగరాజు, ఎస్‌కే రఫీ, మహేంద్ర, శివారెడ్డి, ఇనుకొల్లు మాదిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, నరసింహారావు పాల్గొన్నారు.



వైద్యాధికారులు సంగీత, షాహిదాను సన్మానిస్తున్న ఎంపీపీ వాకా వెంకటరెడ్డి

నాణ్యమైన పొగాకు పండించాలి

కందుకూరు: పొగాకు రైతులు ఉత్తమ యాజమాన్య పద్ధతులు అనుసరించడం ద్వారా నాణ్యమైన పొగాకు పండించవచ్చునని పొగాకు బోర్డు మేనేజర్ (విస్తరణ) దామోదర్ అన్నారు. పట్టణంలోని సీటీఆర్ఐ కేంద్రంలో శుక్రవారం పొగాకు బోర్డు ఆధ్వర్యంలో పొగాకు రైతులు, సాంకేతిక సిబ్బందికి ఉత్తమ యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పొగాకు బోర్డు రైతులకు వివిధ రకాల వ్యవసాయ ఉత్పాదకాలను సబ్సిడీపై రైతులకు అందించి ప్రోత్సహిస్తుందని చెప్పారు. పొగాకు రైతులు ట్రే నర్సరీ విధానాన్ని అనుసరిస్తే మంచి దిగుబడులు వస్తాయని చెప్పారు. పొగాకులో సీటీఆర్ఐ అనుమతిచ్చిన పురుగు మందులను మాత్రమే పిచికారీ చేయాలని, సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించడం వల్ల నాణ్యమైన పొగాకును పండించవచ్చునని, పొగాకులో పొగాకేతర అన్యపదార్థాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రధానశాస్త్రవేత్త అనూరాధ, ప్రకృతి వ్యవసాయాధికారి సుభాషిణి, ఐటీసీ శాస్త్రవేత్త వెంకటేశ్వరరావు, 11వేలం కేంద్రాల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పొగాకు బోర్డు మేనేజర్ దామోదర్

ప్లాస్టిక్ నిషేధించాలి

పొగాకు రైతులకు స్వచ్ఛ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్‌ను వాడడం వల్ల భూమి, నీరు, వాతావరణం కలుషితమై మానవ మనుగడ ఇబ్బందికరంగా మారుతుందని, చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం రైతులకు జనపనార సంచులను పంపిణీ చేశారు.

ఫ్యామిలీ డాక్టర్‌తో మెరుగైన వైద్యం

జరుగుమల్లి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా గ్రామీణులకు సైతం ఆధునిక వైద్య సేవలు అందుతున్నాయని జరుగుమల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కంచుకొండ శ్రీధరరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని నర్సింగోలు సచివాలయ పరిధిలో శుక్రవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ మాట్లాడుతూ.. పేదవాని ఇంటి వద్దకే ప్రభుత్వ వైద్య సేవలు అందాలన్న సదుద్దేశంతో ప్రతిష్టాత్మకంగా ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. 140 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. భవాని లక్ష్మి, చంద్రశేఖర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ శ్రీధర్‌రెడ్డి

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి



కందులూరులో రైతులకు యాజమాన్య పద్ధతుల పుస్తకాలు పంపిణీ చేస్తున్న అన్నపూర్ణ

- ఆత్మా పీడీ అన్నపూర్ణ

టంగుటూరు: రైతులు యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడి పొందుతారని ఆత్మా పీడీ, జిల్లా వనరుల కేంద్రం సమన్వయకర్త అన్నపూర్ణ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కందులూరు గ్రామ రైతు భరోసా కేంద్రం పరిధిలోని రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు పంటల సాగుపై కార్యక్రమం నిర్వహించారు. పంటల్లో సమగ్ర యాజమాన్య పద్ధతులైన విత్తన శుద్ధి, జీవన ఎరువుల వాడకం, పచ్చి రొట్ట పైర్ల ప్రాముఖ్యతను ఆత్మా పీడీ వివరించారు. ఏఓ స్వర్ణలత మాట్లాడుతూ.. రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటు పద్ధతి, ప్రయోజనాలు, ఇతర వ్యవసాయ శాఖ ద్వారా అందుబాటులో ఉన్న వివిధ పథకాలను రైతులకు తెలియజేశారు. ఉద్యానశాఖాధికారి తేజ మాట్లాడుతూ.. ఉద్యాన పథకాలు, మిరప పంటలో యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ప్రతి ఐదుగురు రైతులకు వీఏఎం జీవన ఎరువును ఉచితంగా పంపిణీ చేసి, పొలంలో ఏ విధంగా ఉపయోగించాలో ప్రయోగాత్మకంగా చూపారు. అనంతరం కంది, మినుము, పొగాకు, మిరప పొలాలను రైతులతో సందర్శించి, వివిధ సూచనలిచ్చారు. కార్యక్రమంలో సర్పంచి పసుమర్తి ఈశ్వరమ్మ, ఏఈఓ వెంకటేశ్వర్లు, వీఏఏ సుజాత, రైతులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్ట రీత్య నేరం



సీతారాపురంలో బాల్య వివాహాల నిషేధం పై అవగాహణ కల్పిస్తున్న అధికారులు

హనుమంతునిపాడు: బాల్య వివాహాలు చేయటం చట్ట రీత్య నేరమని ఎంపీడీఓ కె. లలిత అన్నారు. శుక్రవారం 14 సచివాలయ పరిధిలో సర్పంచ్‌ల అధ్యక్షతన బాల్య వివాహాల నిషేధం అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పురుషునికి 21 సంవత్సరం,స్త్రీని 18 సంవత్సరాలు నిండకుండా వివాహం నిర్వహించకూడన్నారు. ఏఓ క్రిష్ణారావు, కార్యదర్శులు సంధ్య, ఆచారారి ,అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దొనకొండ ఎఫ్‌ఏ అనారోగ్యంతో మృతి

దొనకొండ: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మురికిపూడి శాంతికుమారి కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధ పడుతోంది. ఒంగోలులో మెరుగైన వైద్యం పొందుతూ శుక్రవారం మృతి చెందింది. ఆమెకు భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు. శాంతికుమారి భౌతిక దేహాన్ని ఉపాధి సిబ్బంది సందర్శించి నివాళులర్పించారు.

పంటల పరిశీలన

హనుమంతునిపాడు: ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలను వర్షా భావంతో బెట్టకొచ్చిన మినుము, అసంద, కంది, జొన్న, తదితర పంటలను మండల వ్యవసాయాధికారి కేవీ రమణ శుక్రవారం పెద్దగొల్లపల్లి పెద్దగొల్లపల్లి సచివాలయ పరిధిలో పరిశీలించారు. ఏవో కేవీరమణ, వీఏఏలు ఆంద్రా కాశయ్య, కళ్యాణి, సర్పంచ్ అరుణమ్మ పాల్గొన్నారు.

వలేటివారిపాలెం: మండలంలోని అంకభూపాల పురం గ్రామంలో సాగులో ఉన్న మినుము పంటను మండల వ్యవసాయ అధికారి ఎం. హేమంత్ భరత్ కుమార్ రైతులతో కలిసి మినుము పంటను శుక్రవారం పరిశీలించారు. ఉద్యానవన సహాయికులు నాగరాజు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



పెద్దగొల్లపల్లి రైతులతో మాట్లాడుతున్న ఏఓ కేవీ రమణ

ప్రతి ఇంటికి నీరు అందించడమే లక్ష్యం

వీసీపల్లి: మండలంలోని ప్రతి ఇంటికి నీరు అందించడమే లక్ష్యంగా కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధుసూధన్ యాదవ్ కృషి చేస్తున్నట్లు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ గోపవరపు బొర్రా రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని మాచర్ల వారిపల్లి లో ఇంటింటి కొళాయి కార్యక్రమంప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలసాని మోహన్, ఎంపీటీసీ సభ్యులు గుంటగాని బాస్కర్, సీనియర్ నాయకులు యేరువ నరసింహం, బోగాల మాలకొండారెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.



కుళాయిని ప్రారంభిస్తున్న కన్వీనర్ బొర్రారెడ్డి

బీడు భూముల్లో సైతం ప్రకృతి సేద్యం



విత్తన శుద్ధి చేస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

- ఆరోగ్యంతోపాటు అధిక ఆదాయం
- ప్రకృతి వ్యవసాయాధికారి విజయలక్ష్మి

టంగుటూరు: రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వి.సుభాషిణి ఆదేశాల మేరకు బీడు భూముల్లో ప్రకృతి వ్యవసాయం అమలుపై డ్రౌట్ ప్రూఫింగ్ మోడల్‌ను మర్లపాడు యూనిట్‌లో శుక్రవారం అమలు చేశారు. ఇందులో ప్రతి మూడు అడుగులకు ఆముదం, కంది, అలసంద, గోరు చిక్కుడు, అనుములు, సజ్జ విత్తనాలు నాటారు. ప్రకృతి వ్యవసాయాధికారి తుమ్మలపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ.. ప్రకృతి సాగుతో పర్యావవరణాన్ని కాపాడవచ్చన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని ఇచ్చే ప్రకృతి వ్యవసాయం ఇప్పుడు అందరికీ ఆమోద యోగ్యమైనదన్నారు. భవిష్యత్తులో మరింత మంది రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని కోరారు. ప్రకృతి సేద్యం వల్ల భూమి సారవంతంతోపాటు ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఐసీఆర్పీలు శృతి, మరియమ్మ, జోత్స్న, హరిత, సుజాత, గ్రామ రైతులు పాల్గొన్నారు.



విత్తన శుద్ధి చేస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



బ్లీచింగ్, ఆయిల్ బాల్స్ చల్లిస్తున్న చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి రూరల్: ప్రతి ఒక్కరు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతలను పాటించాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 20వ వార్డు ఇందిరా కాలనీలో శుక్రవారం ఫ్రైడే, డ్రైడే కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. కౌన్సిలర్ పసుపులేటి దేవ, ఏఈ కోటేశ్వరరావు, కృష్ణ, మన్సూర్ పాల్గొన్నారు.

ప్రతి కార్డుదారునికి రేషన్ పంపిణీ చేయాలి

కనిగిరి రూరల్: ప్రభుత్వ ఎంతో ప్రతిష్టాత్మంగా మొబైల్ రేషన్ పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. శుక్రవారం చైర్మన్ రేషన్ మొబైల్ వాహనంలో రేషన్ బియ్యం పంపిణీని పరిశీలించారు. కౌన్సిలర్ పసుపు లేటి దీప, వివిధ శాఖల అధికారులు న్నారు.